ఈనెల 6వ తేదీ ఆదివారం దిల్ సుఖ్ నగర్ సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో పేరెల్లి కిరణ్ కుమార్ ,వెన్నెల కుమార్తె రిచి, కుమారుడు రిషి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి వి 3 , విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణకు ఆహ్వాన పత్రికను అందజేసిన పేరెల్లి కిరణ్ కుమార్. ఈ కార్యక్రమంలో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

(విశ్వంభర, చైతన్యపురి)

ఘనంగా ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు

విశ్వంభర, నిజామాబాదు : ఇందూరు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కుమారి కనిష్క, కుమారి ఆద్య శ్రీరాధాకృష్ణుల వేష ధారణలతో నృత్యం చేయడం పలువురు భక్తులను ఆద్యంతం ఎంతోగానో ఆకట్టుకుంది. రాధాకృష్ణుల వేషధారణతో ఆకట్టుకున్న వీరిని భక్తులు , స్థానిక ప్ర జాప్రతినిధులు వీరివురికి అభినందనలు తెలిపారు. అలాగే ఇస్కాన్ టెంపుల్ వారు వారికి ప్రశంస పత్రం అందజేసి శాలువాతో సత్కరించారు.

రాహుల్ గాంధీతో రాకేష్ దత్త భేటీ



విశ్వంభర, హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో హెచ్ సి యు స్టూడెంట్ లీడర్ రాకేష్ దత్త ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి ఓబీసీ సమస్యలపై చర్చించారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాహుల్ గాంధీ ఓ బి సి విద్యార్థి నాయకులతో సమావేశమయ్యారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 10,000 కోట్ల బకాయిల వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని, దేశవ్యాప్తంగా కులగణన ఆవశ్యకతను, ఓ బి సి లకు సామాజిక న్యాయం జరగాల్సిన అవసరాన్ని వివరించారు. ఎన్ ఎఫ్ ఓ బి సి ఫెలోషిప్ సంక్షోభంతో 1000 స్లాట్లు మాత్రమే ఉండడం, నిధులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం వల్ల పీహెచ్డీ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, ఓ యు స్టూడెంట్స్ జయంత్ యాదవ్, రజనీకాంత్ గౌడ్, దీపక్, జె ఎన్ యు విద్యార్థులు పుష్ప రాజ్ దీపా, శశి, రాకేష్ కుమార్, పింకీ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో గురువు పాత్ర ప్రత్యేకమైనది

- ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి



విశ్వంభర, చార్మినార్ : సమాజంలో గురువు పాత్ర ప్రత్యేకమైనదని దారుల్ షిఫా ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందడి వెంకట్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ పాఠశాల నుండి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పార్వతి, తహమీనా, అంజాద్ ఖాన్ లను శాలువాతో సన్మానించారు. మాట్లాడుతూ స్కూల్ నుంచి ముగ్గురికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం చాలా గర్వకారణం అని కొనియాడారు.

జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి: ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి

విశ్వంభర, గడ్డి అన్నారం : నిరుద్యోగ యువతకు వంద రోజుల్లోనే రెండు లక్షల ఉద్యోగాలు నోటిఫికేషన్ జారీ చేస్తామని హామీ ఇచ్చి వెయ్యి రోజులు గడిచిన ఈ ప్రభుత్వం పదివేల ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇయ్యలేదని , వెంటనే జాబ్ క్యాలెండరు ను విడుదల చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. విద్యార్థి,యువ పోరుబాట బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను,యువతకు ఇచ్చిన 420 హామీల అమలులో జరిగిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో "విద్యార్థి, యువ పోరుబాట" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని వివి నగర్ బస్ స్టాప్ నుంచి దిల్ సుఖ్ నగర్ ప్రధాన రహదారి వరకు నిరుద్యోగ యువకులు,బారాస నాయకులు,మహిళలు, పార్టీ కార్యకర్తలచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే అమలు చేయాలని,జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ,యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్,సాగర్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,రమేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, శైలజ,విజయ,గండిసన్ని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

విశ్వంభర, హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. టీసీఎస్ హైపర్‌వాల్ట్, తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో హైపర్‌వాల్ట్, ప్రభుత్వ ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 1 గిగా వాట్ సామర్థ్యంతో టీసీఎస్ హైపర్‌వాల్ట్ సంస్థ రూ.70వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కోదండరాం జన్మదిన వేడుకలు

విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ ఎం. కోదండరాం జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం. నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కోదండరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 17 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవా దృక్పథాన్ని చాటిచెప్పారు. రక్తదానం చేసిన యువకులకు ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నరసయ్య అధ్యక్షతన జరిగిన సభలో కోదండరాం మాట్లాడుతూ.. నాయకుల జన్మదిన వేడుకలను కేవలం ఆర్భాటాలకు పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలకు వేదికగా మలచాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రక్తదానం, పేదలకు సహాయం వంటి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యతతో పనిచేయడమే నిజమైన సేవ అని అన్నారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదురుద్దీన్ మాట్లాడుతూ కోదండరాం జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించిన నగర నాయకులను అభినందించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కోదండరాంను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అలీ, నగర ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్, కోశాధికారి సురేష్, బిగిల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్, మహిళా జన సమితి నాయకులు పుష్ప, నీలా, సక్కుబాయి, కార్మిక నాయకులు ఆకుల శ్రీనివాస్, జహీర్, బాలరాజు, బలవంత్ రెడ్డి, కృష్ణ, నాయకులు బి. రమేష్, పాషా, సదానంద్, నాగభూషణం, సుధాకర్, జవహర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జి హనుమంత్ రెడ్డి, విద్యార్థి జన సమితి ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌తో పాటు వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర ప్రొ. కోదండరాం

- 'మలిదశ ఉద్యమ రథసారథి'గా ఆయన వహించిన పాత్ర ఎనలేనిది
- తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ

విశ్వంభర, చైతన్యపురి: తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ వహించిన పాత్ర ఎనలేనిదని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ అన్నారు. శనివారం చైతన్యపురి శివాజీ విగ్రహం వద్ద కోదండరాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈషందర్భంగా కాచం మాట్లాడుతూ .ఒక అధ్యాపకుడిగా, సామాజిక విశ్లేషకుడిగా సమాజంలో ఎంతో గౌరవం పొందిన ఆయన, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్‌గా ఉద్యమాన్ని ముందుకు నడిపించారన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సామాన్యుల నుంచి మేధావుల వరకు అందరినీ ఒకే వేదికపైకి తెచ్చిన దిశానిర్దేశకుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా ఉద్యమాన్ని ముందుకు నడిపించి, 'ఉద్యమ రథసారథి'గా తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సకల జనుల సమ్మెతో తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చి, ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ ఆంక్షలను ధిక్కరించి, హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ సాక్షిగా లక్షలాది మందితో కోదండరాం నిర్వహించిన 'మిలియన్ మార్చ్' ఉద్యమ చరిత్రలోనే మైలురాయిగా నిలిచింది. నగరంలో శాంతియుతంగా వేలాది మందితో చేపట్టిన 'సాగర హారం', రహదారులపై 'వంట వార్పు' నిరసనలు ప్రజా ఉద్యమ స్థాయిని ప్రతిబింబించాయన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలు నిర్వహించి, పార్లమెంట్ స్థాయిలో తెలంగాణ డిమాండ్‌ను బలంగా వినిపించారు. శాంతియుత మార్గంలో నిరసనలు తెలుపుతూనే, ఢిల్లీ పీఠభూమిని కదిలించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు. ఎంతటి ఉద్రిక్త పరిస్థితుల్లోనైనా శాంతియుత, ప్రజాస్వామ్య యుత పద్ధతులను వీడకపోవడం ఆయన ప్రత్యేకత అన్నారు. గాంధేయ మార్గంలో నిరసనలు తెలుపుతూనే, వ్యూహాత్మకంగా ఉద్యమాన్ని పతాక స్థాయికి చేర్చారన్నారు. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమవ్వడంలో ఆయన నడిపిన ఐక్య కార్యాచరణ కీలకమైన పునాదిగా నిలిచిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజల ఆకాంక్షల సాధన కోసం ఆయన 2018లో 'తెలంగాణ జన సమితి' పార్టీని ప్రారంభించారన్నారు. ఉపాధి అవకాశాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పోరాటాలు కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ సభ్యుడిగా ఉద్యమ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రజా ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్, తెలంగాణ సాధనలో శాంతియుత, ప్రజాస్వామ్య పోరాటానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారన్నారు. ఒక అధ్యాపకుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం, ఒక విప్లవాత్మక ప్రజా నాయకుడిగా రూపాంతరం చెంది తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిందన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

- రేవంత్ పాలనలో అన్ని వ్యవస్థలు విధ్వంసం: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, సరూర్ నగర్ : విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యాడు అని మాజీమంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారము బి ఆర్ ఎస్ వి నాయకుడు షేర్ రామన్ ఆధ్వర్యంలో కొత్తపేట అష్టలక్ష్మి దేవాలయం కమాన్ నుంచి చిత్ర లేఔట్ వరకు పెద్ద ఎత్తున విద్యార్థులతో భారీ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 1000 రోజులు పూర్తయిన ఏ ఒక్క హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా ఉంచితే , అన్ని రంగాలను విధ్వంసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. రైతులకు విత్తనాలు దొరకక, పండించిన పంటను కొనక, రుణమాఫీ చేయకుండా, రైతుబంధు వేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందుల గురిచేస్తున్నాడని అన్నారు. కాళేశ్వరాన్ని కూల్చాలని రేవంత్ రెడ్డి శతవిధాల ప్రయత్నిస్తున్నాడు కానీ కాలువల ద్వారా రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని ధ్యాస కూడా లేదని అన్నారు. మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని 2500 పెన్షన్, తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీ, ప్రతి మహిళను కోటీశ్వరురాలు చేస్తానని ప్రగల్భాలు పలికాడని అన్నారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ని తీసుకువచ్చి యువతకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్ని చేస్తామని హామీలు ఇచ్చాడని అన్నారు. సరూర్నగర్ స్టేడియం కు ప్రియాంక గాంధీ నీ తీసుక వచ్చి యూత్ డిక్లరేషన్ అని చెప్పి ఓట్లు వేయించుకొని యువతను పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వమని నిరుద్యోగులు అడుగుతుంటే అక్రమ కేసులు నిర్బంధాలతో అనగదొక్కుతున్నారని అన్నారు. 100 రోజుల్లోనే 2 లక్షల ఉద్యోగాల హామీ, జాబ్ క్యాలెండర్ ఏమైందని అన్నారు. పేద విద్యార్థులు చదువుకోవద్దని ఉద్దేశంతోనే ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ఇబ్బందుల గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి యువతకు , సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీ ఓ నంబర్ 97ను రద్దు చేయాలని, ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రశ్నించాలని సబితా ఇంద్రారెడ్డిని పాలిటెక్నిక్ జేఏసీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండల్ రెడ్డి ,సాజిద్, అంకిరెడ్డి, ధర్పల్లి అశోక్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, శ్యాం గుప్తా, వెంకటేష్ , జగన్ మోహన్ రెడ్డి, వాజిద్ పటేల్, జగన్, దశరథ్, రవి , రాజు మహిళా నాయకులు లిక్కీ ఉర్మిళరెడ్డి, జయమ్మ, లక్ష్మి ,సుశీల రెడ్డి, అనురాధ ప్రమీల ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది: కొండవీటి ఆరోగ్యం

విశ్వంభర, మెదక్ : విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం అన్నారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండవీటి ఆరోగ్యం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఇలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ ఉత్తమ గురువుల శిక్షణలో విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. జడ్పీ హెచ్ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన చైర్మన్ కాచం



విశ్వంభర, ఎల్బీనగర్ : చైతన్యపురిలోని ఎలిమినేటి మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్ లో వీరమల్ల జ్యోతి, వెంకన్న ల కుమార్తె యమునా, ప్రకాశ్‌ల వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన వి 3, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా కాచం సత్యనారాయణ. కార్యక్రమంలో దేవులపల్లి వెంకన్న, కూరపాటి జగదీష్, ఇరుగు శ్రీధర్ లు పాల్గొన్నారు.

రిపోర్టర్లు కావలెను

V3 NEWS
ప్రజా "విశ్వంభర"
తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108